# జమీన్ రైతు

Regd. No. H. NL. 16
స్థాపితం: 1930
సంపుటి: 57 సంచిక: 42
17-10-1986
శుక్రవారం
12 పేజీలు రూపాయి

స్థాపకులు: నెల్లూరు వెంకటరామానాయుడుగారు
సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి


## జిల్లా నాయకత్వాలకు అభ్యర్థుల ఎంపిక బాధ్యత?

మా హైదరాబాదు విలేఖరి

రాష్ట్ర కాంగ్రెసు (ఐ) లో మళ్ళీ కలకలం కనిపిస్తున్నది. స్థానికసంస్థలకు ఎన్నికలు జరగనున్నట్లు ప్రకటన వెలువడటంతో కొంతకాలంగా స్తబ్దంగావున్న కాంగ్రెసు (ఐ) రాజకీయాలలో మళ్ళీ సందడి మొదలైంది. ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ (ఐ) పార్టీ అన్ని మండలాలకు, అన్ని ప్రజాపరిషత్‌లకు, మునిసిపాలిటీలకు పోటీచేయడం ఖాయం. తెలుగుదేశం- దాని మాజీ మిత్రపక్షాలు ఈసారి కలిసి పనిచేసే అవకాశాలు మృగ్యంకావడంవల్ల తన రాజకీయ ప్రత్యర్థిపై గట్టి దెబ్బతీయడానికి కాంగ్రెసుకు ఇది మంచి అవకాశం. మార్క్సిస్టుపార్టీ మినహా మరే ఇతర కాంగ్రెసేతర ప్రతిపక్షాలుకూడా ఈసారి తెలుగుదేశంతో కలిసి పోటీ చేయడానికి సుముఖంగాలేవు. రామారావు సాంగత్యం ధృతరాష్ట్ర కౌగిలిగా గుర్తించిన కమ్యూనిస్టు పార్టీ భారతీయ జనతాపార్టీలు తమ ఉనికి కాపాడుకోవడానికి తమదారి తాము చూసుకుంటున్నాయి. కమ్యూనిస్టుపార్టీలో బలమైన ఒకవర్గం, బి. జె. పి. లో ఒకవర్గం అక్కడక్కడ స్థానికంగా అవసరమైతే తెలుగుదేశం పార్టీని ఓడించడానికికూడ వెనుదీయకపోవచ్చు. కాంగ్రెసు కంటే తెలుగుదేశం పట్ల తీవ్రవైముఖ్యం కలిగిన శక్తులు ఈ రెండు పార్టీలలో తక్కువేమికాదు.

ఇటువంటి అనుకూల పరిస్థితి బహుశ కాంగ్రెసుపార్టీకి మళ్ళీ ఎక్కడ దొరుకుతుంది? అంతేకాదు- వరుసగా శ్రీ రామారావు తీసుకున్న నిర్ణయాలు బెడిసికొట్టడం వల్ల తెలుగుదేశం ప్రభుత్వం పలుకుబడి, ప్రతిష్ఠ తగ్గుముఖం పట్టాయి. కొన్ని నిర్ణయాలు కోర్టులో వీగిపోతే, మరికొన్ని నిర్ణయాలను ప్రజలే ప్రతిఘటించి, ప్రభుత్వం వాటిని ఉపసంహరించుకొనేట్టు చేశారు. ప్రజాహర్షామోదాలతో శ్రీ రామారావు అమలుజరిపిన ఒక్క పథకంకూడా ఇటీవలికాలంలో కనిపించడంలేదు.

కాంగ్రెసేతరపార్టీలలో అనైక్యత,అధికారపార్టీకి కలిగిన అప్రతిష్ఠమూలంగా నెలకొన్న రాజకీయ వాతావరణంవల్ల కాంగ్రెసు ఏమైనా లాభం పొందగలదా? అన్నదే ఇప్పుడు ప్రధానప్రశ్న. తెలుగుదేశం ప్రభుత్వం బూటకపు చేష్టల వల్ల కాంగ్రెసుపట్ల ప్రజలలో మళ్ళీ విశ్వాసం ఏర్పడుతున్నదని, కాంగ్రెసు పలుకుబడి పెరిగిందని పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావు నమ్ముతున్నారు. కాగా తెలుగుదేశం విఫలతలు కాంగ్రెసుకు లాభించలేదని అంచనా వేసేవాళ్ళుకూడా చాలామంది వున్నారు. ఈ విషయం ఎలావున్నా, ఒక్కపనిగనుక కాంగ్రెసు నాయకులు చేయగలిగితే ప్రజలలో ఇప్పటివరకు నమ్మకం ఏర్పడినా, ఏర్పడకపోయినా, ఇకముందు మాత్రం ఏర్పడుతుంది. అదేమిటంటే, కాంగ్రెసు నాయకులు అందరూ కలిసి పనిచేయడం. తమ వ్యక్తిగత ఇష్టాయిష్టాలు, లాభనష్టాలను కొంతసేపు మూసీనదిలోకి నెట్టి తెలుగుదేశాన్ని ఓడించడం. ఆంధ్రప్రదేశ్‌లో తిరిగి కాంగ్రెసు ప్రాభవాన్ని ప్రతిష్ఠించడం ఏకైక ధ్యేయంగా పనిచేయడం ఇప్పుడు తక్షణ కర్తవ్యంగా వారు గుర్తిస్తేచాలు- ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు సమ్మోహనాశక్తిని ఛేదించడానికి ఉమ్మడి కృషి అత్యవసరమని వారు భావిస్తేచాలు!

—కొరవ 7వ పేజీలో

### సమన్వయ సంఘం ఏర్పాటు కొందరి కోర్కె- స్థానికులకే బాధ్యత అప్పగింత వెంగళరావు ఎత్తుగడ!


హైదరాబాద్‌లో నెల్లూరు భోజనం

## రుచి డీలక్స్ ఏ.సి.

వెజిటేరియన్ అండ్ నాన్ వెజిటేరియన్
ఆర్. టి. సి. క్రాస్‌రోడ్స్ - హైదరాబాదు

22-10-86 బుధవారం శుభప్రారంభం









కోట్లాది ప్రజల మన్ననలందుకున్న
రుచికి - శుచికి - నాణ్యతకు సాటిలేని

చంద్రిక బీడీలనే వాడండి

Distributors: M/s. BOMBAY AGENCIES
Big Bazaar ;-: Nellore

# ప్రజలలో ఉత్సాహం లేదు-పార్టీవారికి ప్రాధాన్యత లేదు!

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు రెండు రోజులు నెల్లూరు జిల్లాలో గడిపి వెళ్ళారు. 9వ తేదీ మధ్యాహ్నం ఉదయగిరికి వచ్చారు; 10వ తేదీ తిరిగి వెళ్ళారు. ఈ మధ్య లో రెండుమూడు వందల కిలోమీటర్లు ప్రయాణించివుంటారు రెండు దఫాలుగా బహిరంగ సభల్లో మాట్లాడివుంటారు. కానీ ఇంతా తిరిగిన తర్వాత ఆయనవల్ల జిల్లాకు ఏమిలాభం కల్గిందని ప్రశ్నించుకుంటే సమాధానం శూన్యం; ఉదయగిరిలో నిధుల వాగ్దానం అరకోటితో మొదలై, నెల్లూరు కొచ్చేసరికి 15 కోట్లకు పెరిగినమాట వాస్తవమే: కానీ అవి నిజంగా ఇచ్చే నిధులేనా? ఇచ్చినా బడ్జెట్‌లోవేనా, లేక అదనంగా ఇస్తారా? బడ్జెట్ లో నిధులైతే ఇవ్వడానికి ఈయనెవరు? అదనపు నిధులైతే ఎక్కడినుంచితెస్తారు? ఈ నిధులలో అవ్యయకర్తా? పేదసాదకు పని కల్పించే పథకాలు వేస్తారా? వంటి ప్రశ్నలన్నీ ప్రక్కనపెట్టండి.

అసలు జిల్లాలో కరువు పరిస్థితులను ఆయనేమాత్రం అవగాహన చేసుకున్నా డన్నది పెద్ద సందేహం! ఎన్టీఆర్ కరువు గురించిమాత్రం మహోపన్యాసం చేశారు; హృదయం కరిగిపోతుం దన్నారు; కళ్ళనీళ్ళు పెట్టుకున్నారు; గద్గద కంఠంలో డైలాగులు పల్కించారు;



కానీ, తన ఆల్విన్ రథం దుమ్మురేపిన జనంవైపు తప్ప, ఎండిన చెరువులను, బీటలువారిన పంటపొలాలను కనీసం

> ## నిస్సారంగా సాగిన ముఖ్యమంత్రి పర్యటన

తొంగిచూడలేదు. ఆయన దృష్టి అంతా జనంవైపు, వారిలో మహిళలవైపు ఎక్కువగా ప్రసరించింది. పూలమాల తొరికితే అదవాళ్ళపై విసరడం, వారికి నచ్చే మాటలు పల్కించడానికే ఆయన సమయం సరిపోయింది.

యితే జనంలో మాత్రం ఆ ఉత్సాహం ఏ కోశానా కనపడలేదు. సాధారణ కాంగ్రెస్ ముఖ్యమంత్రులు వస్తే ప్రజలలో కన్పించే ప్రతిస్పందన కంటే అదనం ఏమీలేదు. 1982 నుంచి ఎన్టీఆర్ పర్యటనలను జాగ్రత్తగా గమనిస్తున్న విలేఖరులకు ఈ పర్యటన నిస్సారంగా, నిస్తేజంగా కన్పించింది.

ప్రజల ఉత్సాహం సంగతటుంచండి-ఎన్టీఆర్ ఈ పర్యటనలో ఎందువల్లనో ఎమ్మెల్యేలను అసలు పట్టించుకోలేదు; కనీస ప్రాధాన్యత కూడా ఇవ్వలేదు. ఉదయగిరిలో మొదట ఎమ్మెల్యేలతో ఆల్విన్ రథంలోకల సమావేశం జరిపారు. అందులో కాంగ్రెసు ఎమ్మెల్యేలు రాజమోహనరెడ్డి, నలికి యానాదిరెడ్డి పాల్గొనగల్గారుగాని, తెలుగుదేశం ఎమ్మెల్యేలకు అవకాశంలేదు. మరీ విచిత్రమేమిటంటే, జిల్లా అధ్యక్షుడు శ్రీ ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి వ్యాన్ ఎక్కబోతే సెక్యూరిటీ అధికారులు నిర్దాక్షిణ్యంగా దించి పారేశారు. లోపలున్న మంత్రివర్యులు కూడా మౌనముద్ర వహించి ఈ దృశ్యం తిలకిస్తుండినారు. తర్వాత వ్యాన్‌పైన

-కొరవ 8వ పేజీలో

## ప్రీతికరమైన విలువైన బహుమతి!

గతవారంలో నాకు ఒక అత్యంతప్రీతికరమైన బహుమతి లభించింది. మాజీ మంత్రి, ప్రదేశ్‌కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ మంగలి వెంకటకృష్ణారావు నెల్లూరుకు వచ్చినప్పుడు తన షష్టిపూర్తి జ్ఞాపకచిహ్నంగా ధ్యానముద్రలో గంభీర వదనంతో వున్న మహాత్మగాంధీ ప్రతిమను బహూకరించి పోయారు! అది విలువకట్టలేని బహుమానం; నాకు అనిర్వచనీయమైన ఆనందం!

గాంధీజీ బొమ్మలు, విగ్రహాలు ఎన్నో చూచాను; కాని వాటిలో చేతికర్ర, మునలితనముతప్ప బాపూ పోలికలే వుండవు. దేశ ఖ్యాతి చెందిన శిల్పి దేవీప్రసాద్ రాయ్ చౌదరి తయారుచేసిన గాంధీజీ కంచు విగ్రహాలలో సైతం పోలికలు తక్కువ; ఆయన తయారుచేసిన గాంధీజీ విగ్రహం (బస్ట్) ఒకటి నెల్లూరు జిల్లాపరిషత్తు ఆఫీసులో వుంది, చూడండి; దాన్ని ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో మంత్రిగా వుండిన నాయకంటి శంకరరెడ్డిగారు ఆవిష్కరించారు. ట్రంకురోడ్డులో గాంధీజీ శిలావిగ్రహం వుంది; ముఖంలో పోలికలేమైనా వున్నాయంటారా? గాంధీజీ విగ్రహాలన్నీ చేతికర్రనుబట్టి ఒహో, ఇది గాంధీ విగ్రహంగావుంది అనుకోవలసినట్లుగా వుంటుంటాయి!

మొన్న మంగలి వెంకటకృష్ణారావుగారు బహూకరించిన ప్రతిమ టేబిల్ మీద పెట్టుకొని దానివంక చూస్తుంటే, ప్రార్థనా సమావేశంలో ప్రత్యక్షంగా బాపూనే చూస్తున్నట్టుగావుంది. కలకత్తా బేలూరు మఠంలో శ్రీ రామకృష్ణుని విగ్రహాన్ని చూస్తుంటే ఎంతసేపు

## పినాకినీ తీరం

చూచినా తనివితీరదు. అది జీవం వుట్టిపడుతుంటుంది. ఆవిధంగానే వుంది ఈ ప్రతిమకూడా. అంత సజీవమైన గాంధీ ప్రతిమను తయారుచేసినశిల్పి; తన షష్టిపూర్తి బహుమాన వస్తువుగా మహాత్ముని ప్రతిమను ఎన్నుకున్న శ్రీ మంగలి అభినందనీయులు.

దేవుడంటే నాకు గాంధీజీయే దేవుడు. నేను చూచినదేవుడు, నేను విన్నదేవుడు, నేను మనసారా దణ్ణంపెట్టే దేవుడు ఆయనే. అందువల్లనే ప్రాణంతో వున్నట్లుగా అనుభూతి కల్గించే గాంధీజీ ప్రతిమ లభించిన సంతోషంలో ఈ నాలుగుముక్కలు వ్రాయవలసివచ్చింది.

## మరుపూరువారు అదృష్టవంతులు!

కోదండరామిరెడ్డిగారిని పొట్టిగావ్రాయదలచుకున్నా మరుపూరు అనరు; మరుపూరువారు అంటున్నారు. మొన్న సహస్ర మాసోత్సవ సంచిక సమర్పణ సభ సందర్భంలో టపుగాహాలు గేటుకు కట్టిన అభిమానులూ మరుపూరువారు అనే వ్రాసివుంచింది; అందువల్ల నేనూ 'వారు' అనే అంటున్నాను.

మరుపూరువారినిగాని, మరుపూరు వారిని గూర్చిగానివినడం పాతవారికి ఇక రుచించదు. యాభైఏళ్ళుగా వినివిని వెగటై

-కొరవ 8వ పేజీలో

## •• శ్రద్ధాంజలి ••



జననం: 1892 మరణం: 1984

ప్రముఖ ఖద్దరుధారి, అందరిచేత మంచి అనిపించుకొనిన నిష్కపటి, నిర్మోహమాటి, దామేగుంట సర్పంచ్‌గా, మునసబుగా, M. P. C S. ప్రెసిడెంటుగా ప్రజలకు ఎనలేని సేవచేసిన ప్రేమమూర్తి -

### దాసు అయ్యన్నశెట్టిగారు

స్వర్గస్థులై 17-10-10.86 తేదికి రెండు సంవత్సరాలైనది.
వారి ద్వితీయ వర్ధంతి సందర్భంలో
మా శ్రద్ధాంజలి

దాసు సుబ్బరామయ్య - కుమారుడు
సరోజనమ్మ - కోడలు
ఇండ్ల వనమ్మ - కుమార్తె, ఇండ్ల వెంకయ్య - అల్లుడు
మరియు మనుమలు - దాసుమరాండ్రు.

## కుందేళ్ళ అమ్మకము

మావద్ద ఈ క్రింది కుందేళ్ళ రకములు పెద్దవి, చిన్నవి అమ్మకమునకు సిద్ధముగా ఉన్నవి.

సోవియట్ చించిల్లా (Soviet Chinchilla)
సోవియట్ గ్రే జైంట్స్ (Soviet Grey Giants)
సోవియట్ వైట్ జైంట్స్ (Soviet White Giants)
న్యూజిల్యాండ్ వైట్ (Newzealand White)
బ్లాక్ బ్రౌన్ (Black Brown) - డచ్ (Duch)
అంగోరా (Angora)

కుందేళ్ళ పెంపకంమీద అనుభవజ్ఞులచే శిక్షణ ఇవ్వబడును.

MRS. SUDHAKAR REDDY
వివరములకు: M/s. Divya Rabbit Breeders & Exporters
Plot No. 57, 4th Line, Kanakadrga Gazetted Officers Colony, Vijayawada-520 008.

# మంత్రికి కష్టం కల్గుతుందని జిల్లా నష్టపోవాల్నా?

కాంగ్రెసువాదులకు పొత్తులపూరం దిశలు నేడు ఎవరు విమర్శలు గురి పెట్టడం లేదు: మంత్రుల్నిపైగా పొగడడం, పొగిడించుకోవడంకన్న విరేమి లేకుండా వున్నట్టుంది ప్రభుత్వంలోని సిరి పార్టీపైఎట్లా పావం? అందువల్లే మంత్రులంటే 'మన వాళ్ళే' నటువంటి అలవాటులో పొరపాటు పోతుంది.

మొన్న 8 తేదీ జరిగిన ప్లానింగ్‌బోర్డు సమావేశంలో కాంగ్రెసు ఎమ్మెల్యే మాత్రమే గాకుండా జిల్లా కాం. అధ్యక్షుడు కూడా అయిన శ్రీ కె. వి. సుబ్బారెడ్డి, రెవిన్యూ మంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిని ప్రశంసలతో ముంచెత్తడంలో 'కాంగ్రెసు అలవాటే'నని అనుకోవడంకన్న ప్రత్యేకంగా తప్పుపట్టలేము. "శ్రీనివాసులు రెడ్డిగారిపై వారి పార్టీ ఎమ్మెల్యేలే ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది: అయితే ఆయన ప్లానింగ్ బోర్డు అధ్యక్షునిగా వుండగా అందరం కలిసికట్టుగా అభివృద్ధి పనులు చేసుకుంటుంటినాం: ఆయన నేతృత్వంలో జిల్లాలో ప్రగతి కార్యక్రమాలు బాగా జరుగుతున్నవి; అవసరంగా రాజకీయాలు చొప్పించరాదు సంఘంలో" అన్నారట ఆయన. ఒక కాంగ్రెసు ఎమ్మెల్యే, తెలుగుదేశం మంత్రిని ఇంతగా పొగడడం విశేషం కాదంటారా?

> ★ రాయలసీమవాసులు కోపపడతారని కె సి కెనాల్ నీళ్లు నెల్లూరుకు తేలేదట
>
> ★ నల్లపరెడ్డి నాయకత్వంజిల్లాను ప్రగతిపథంలో నడిపిస్తూందని కాంగ్రెస్ ఎమ్మెల్యే కితాబు!

శ్రీనివాసులురెడ్డిగారికి ఈ ప్రశంసలు చాలతేదేమో. తనకు తాను కొద్దిసేపు స్వోత్కర్షకూడా చేసుకున్నారు. నాకు ఆరోగ్యం బాగలేక నెల్లూరు రాలేదేగాని, ఇక్కడి కరువు పరిస్థితి గురించి ఎప్పటికప్పుడు కలెక్టరుతో మాట్లాడి, అన్ని ఏర్పాట్లు చేయిస్తూ వున్నాననన్నారు ఆయన; రాయలసీమ వాసులు తనపై ఆగ్రహిస్తారని కాని, లేకుంటే కె సి. నీళ్ళు తెచ్చేవాడను; వారికి కోపం కల్గకుండా వుండడానికి వున్న నీళ్ళతోనే సర్దుకోమని ఉచిత సలహా ఇచ్చారు.

శ్రీనివాసులురెడ్డిగారు రాష్ట్రానికి మంత్రిగాని, రాయలసీమకు లేదా నెల్లూరు జిల్లాకు మంత్రికారు; రాష్ట్రంలో వున్న వనరులు ఏ ప్రాంతానికి ఎప్పుడు అవసరమైతే అక్కడకు తరలించాలిగాని, రాజకీయంగా తనకు ఇబ్బందులెదురౌతాయని వెనుకడుగు వేయడమేమిటి? ఆయనకు నష్టం కల్గుతుందని ఒక జిల్లాఅంతా

—కొరవ 8వ పేజీలో




# విజయమహల్ గేటు రోడ్డును మునిసిపాలిటీ మరచిపోయిందా?

విజయమహల్ లెవల్‌క్రాసింగుక్రింద తూర్పుగావున్న రోడ్డు కరము మురదస్థంగా వుంటున్నది: ఇప్పుడు కాదు, ఎప్పుడూ దానిగతి దుర్గతిగానే వుంటున్నది. వెంకటరామపురం, వేదంవారి అగ్రహారం, బాలాజీనగర్, ఏ సి నగర్ వగైరా ప్రాంతాలకుపోయే అతిప్రధానమైన రోడ్డు అది. అంతేకాదు పొత్‌స్టేషన్ అండర్ బ్రిడ్జి జలమయమైనపుడు మొత్తం రోడ్డు ట్రాఫిక్ అంతా ఈ లెవల్ క్రాసింగ్ గుండానే సాగాలి. అంతేకాదు, స్టోన్‌హౌస్‌పేట రైల్వే బ్రిడ్జి మెరమ్మతు చేసుకుంటూ అది ట్రాఫిక్‌ను మూసివేయబడి, పొత్‌స్టేషన్ అండర్ బ్రిడ్జి నీటితో దాటడానికి లేనపుడు ట్రంకురోడ్డు మీద సాగే ట్రాఫిక్‌కు అంతాకూడా ఇదే మార్గం.

ఇంత ప్రధానమైన, ఇంత ట్రాఫిక్ రద్దీగలిగిన విజయమహల్ లెవల్ క్రాసింగ్ రోడ్డు ఎట్లావుండాలి? కనీసం అన్నిరోడ్లవలె సాదాసీదాగానైనా వుండవలసిన అవసరంలేదా? గతుకులుగారు, గుంటలు మడుగులతో పెద్దవాహనాలైతే అటు ఇటు వూగుతూ ఎక్కడ పడిపోతాయోననేంత అస్తవ్యస్తంగా వుంది ఆ రోడ్డు. కొంతకాలం గేటుక్రిందనే ఒక కట్టెలడొడ్డి ఆయన రోడ్డును ఆక్రమించుకొని, కోర్టుదాకాపోయి కొన్ని సంవత్సరాల పాటు ఇరుకు గతుకుల బ్రతుకు వనుభవించింది ఆ రోడ్డు. తర్వాత రోడ్డు రెండువైపులా ఇళ్లుకట్టే కార్యక్రమంలో తోలబడిన రాతిగుట్టలతో రాకపోకలకే ఇబ్బందిగా ఎక్కువగా వున్నది ఎప్పుడూ గుంటలు, మడుగులు!

ఆ రోడ్డు వేసుకున్న ఫర్మ్, లేక ఆ రోడ్డుగుండా సాగే ట్రాఫిక్ చేసుకున్న పాపమో, లేక గేటు అవతల వున్న ప్రాంతాలవారి గ్రహచారమో ఏమోగాని, మురకిష్టంగా వున్న ఆ రోడ్డును మునిసిపాలిటీ మరచిపోయినట్లే వుంది. మగతనిద్రలో వున్న మునిసిపాలిటిని లేపి,

> ## నెల్లూరు సంగతులు

కళ్ళుసులిమిచూపి ఆ రోడ్డు దుస్థితిని చూపించే నాథుడు లేడా?

### బియ్యం సేకరణ రద్దుచేయండి!

సెప్టెంబరు నెలకు మొలగొలుకు నారు వేతలు పూర్తికావలసిఉండిపోయి ఈ సంవత్సరం నీటి ఎద్దడి దృష్ట్యా రైతులు నార్లే పోయలేదని, ఆ కారణంగా వచ్చే సంవత్సరం ఫుడ్ కార్పొరేషన్‌కుగాని, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్‌కుగాని సేకరించడానికి ధాన్యం లభ్యంకాదని, కాబట్టి వచ్చేపంట సంవత్సరంలో బియ్యం సేకరణను రద్దు చేయవలసిందిగా కోరుతూ నెల్లూరు జిల్లా రైస్‌మిల్లర్స్ డీలర్ల అసోసి

—కొరవ 10వ పేజీలో

# ఆరోజుల్లో గెజిటెడ్ పోస్టు- ఎంత విలువ, గౌరవమో!

> ## అధికారి అనుభవాలు
>
> • • •
>
> దరిమడుగు రామయ్య
>
> (రిటైర్డ్ డిప్యూటీ సెక్రెటరి)

మద్రాసులో వెంటనే ఇల్లుదొరకక పొన్నేరితాలూకాలోని మింజూరుదగ్గర వుండే అనుపంబట్టు గ్రామంలో ఒక పూరియింటిని అద్దెకుతీసుకొని అందులో కాపురంపెట్టాను. ప్రతిరోజు ఉదయం రైలులో మద్రాసువెళ్ళి ఆఫీసుపనిచూచుకొని సాయంత్రం తిరిగి అనుపంబట్టు వస్తూవుండేవాణ్ణి. 1948-49 లో కొంతకాలం కంట్రోలర్‌కమాడిటీస్‌డైరెక్టర్ ఆఫీసులో సూపరింటెండెంటుగా పనిచేసి, తూర్పుగోదావరి జిల్లాలోని పెద్దాపురానికి రేషనింగ్ ఆఫీసరుగా వెళ్ళాను. అప్పుడు శ్రీ డి. బాలసుందరమ్ ఐ. ఎ. ఎస్. గారు తూర్పుగోదావరి జిల్లాకలెక్టర్. ఈ సమయంలోనే, అమలాపురం దగ్గర ముమ్మిడివరం గ్రామంలో ఒక హరిజన బాలుడు తపస్సు ప్రారంభించి తర్వాత ముమ్మిడివరం బాలయోగిగా ప్రసిద్ధి చెందాడు. పెద్దాపురంలో రేషనింగ్ పెట్టడానికి తగిన యేర్పాట్లు చేయబూనుకోగా, అచ్చటి ప్రజలకు రేషనింగ్ యిష్టములేక నాకూ నా సిబ్బందికీ సహకరించలేదు. ఈ విషయం రెవిన్యూబోర్డు సివిల్ సప్లయివారికి తెలిపాను. సామరస్యంతో, ప్రజల సహకారంతో, రేషనింగు పెట్టాలని వారు తిరిగి, వ్రాశారు. నేను ఏదో కంటూ అవస్థపడుతూ వుంటగా ప్రజా దోళనవల్ల, రేషనింగ్ తీసివేయడమయినదని మద్రాసునుండి ఉత్తరువులు వచ్చాయి. వెంటనే తిరిగి సెక్రటేరియట్ వెళ్ళి విద్యాశాఖలో అప్పర్ డివిజన్ గుమాస్తాగా చేరాను.

24-4-1950 న విద్యాశాఖలో సూపరింటెండెంటుగా ప్రమోషన్ వచ్చింది. అప్పుడు మాకు శ్రీ కె. ఎం. ఉన్నితన్, ఐ. సి. యస్. గారు సెక్రటరి, శ్రీమాన్ చక్రవర్తి రాజగోపాలాచారి గారు ముఖ్యమంత్రి, డాక్టర్ యం. వి. కృష్ణరావుగారు విద్యామంత్రి, డాక్టర్ కృష్ణరావుగారికి విద్యాశాఖయేగాక, హరిజనోద్ధరణ, సమాచార శాఖలు కూడా యిచ్చారు. ఫైళ్ళు కొత్త మందంగా నడవడంతో ఒకరోజు సెక్రటరీగారు నన్ను పిలిచి "మంత్రిగారికి నిన్ను పి. ఎ. గా వేస్తున్నాను ఫైళ్ళను చూడడంలో వారికి సహాయపడి, ఫైళ్ళు యేలాటి ఆటంకమూ గాకుండా చూడవలసిన జాగ్రత్త నీదే.'

—కొరవ 10వ పేజీలో

# మండలాల ఎన్నికలకు అప్పుడే ముఠాపోరాటాలు!

మండలాల ఎన్నికలు వస్తాయో లేదో, వచ్చినా ఎన్ని నెలలకు వస్తాయో ఎవరూ ఊహకూడా చేయలేకపోతున్నారు గాని, ఆ పేరుతో కావలిలో ముఠా పోరాటం మాత్రం ముమ్మరమైపోయింది. ఒకరిపై ఒకరు వంతులు వేసుకుని అధిష్టానవర్గానికి దాడిలు చెప్పడం, పార్టీలో తమ ప్రాబల్యం నిరూపించుకోవడానికి ఉద్ధతమైన పక్కుర్తి తమలకు సమకట్టడంతో కావలి రాజకీయాలు కంపుకంపుగా తయారై వున్నాయి.

మొన్నమొన్నటి వరకు కావలి డివిజన్లో తెలుగు నాయకుడు డాక్టర్ ప్రభాకర నాయుడు ఒక్కరే! ఆయన కను సన్నలతోనే రాజకీయం నడిచింది. తప్పు మందిపేళ్ళ ప్రాయంగా ఒక్కరు ఇతే అయిందిగాని. ఆయన ఒక్కు ఎక్కడా

## కావలి కబుర్లు

పల్లెటూర్లో మూకతో కళకళలాడుతుండేది. డాక్టరుగారు పిడికిలి బిగించారేమో, ఇప్పటానందడిలేను, పైపెచ్చు మాజీ ఎమ్మెల్యే శ్రీ గొట్టిపాటి కొండపనాయుడు తెలుగుదేశంలో తనదంటూ ఒకవర్గాన్ని గుర్తింపజేయడానికి, బలపరచడానికి నడుం కట్టున్నారట.

మొన్నమొన్నటివరకు నాయుడుగారి వర్గం అసంతృప్తితో ఆట్టుడికిపోయేది అందువల్లే ఎమ్మెల్యే ఎన్నికల్లోకూడా వారికిట్టు కాంగ్రెసేయుడు యానాదిరెడ్డికి పడ్డాయి. అప్పట్లో కొండపనాయుణ్ని ముఖ్యమంత్రి పెద్దగా పట్టించుకునేవాడు కూడా కాదు. ఇప్పటికిప్పుడు ఈయన మండల స్వరూపస్వభావాల పుస్తకం ప్రచురణకేరుతో ఎన్టీఆర్‌ను తరచుకలసి కొద్దిగా సాన్నిహిత్యం పెంచుకున్నాడట.

—కొరవ 7వ పేజీలో

# మంత్రులకంటే బంట్రోతులు మేలు!

ఈనెల 10, మరియు 11 తేదీల్లో ప్రకాశంజిల్లాలో జరిగిన ముఖ్యమంత్రి శ్రీ ఎన్టి రామారావు కరవు నుడిగాలి పర్యటన జిల్లా రాజకీయవర్గాల్లో పడగలి వీయించింది ముఖ్యమంత్రి ఇద్దరల్లుళ్ళ బలాబలాల కూనికకు ఈ పర్యటన దోహదం చేసింది. రాష్ట్రస్థాయిలో చిన్నల్లుడు చంద్రబాబునాయుడుకే అన్ని విషయాల్లో ప్రాముఖ్యతనిచ్చే ముఖ్యమంత్రి శ్రీ రామారావు ప్రకాశంజిల్లా పర్యటనలో మాత్రం పెద్దల్లుడు డా॥ వెంకటేశ్వరరావుకే ఎక్కువ ప్రాముఖ్యతనిచ్చారు.

11వ తేదీ మోపాడులో జరిగిన అధికార, అనధికారుల సమావేశంలో ముఖ్యమంత్రి అందరు ఎమ్మెల్యేల, ఎంపిల మీదా తీవ్రంగా విరుచుకుపడ్డా దగ్గిరాల వద్ద కట్టబ బలంచేసి కొమ్మపూరు కాల్వ నీటితో కాలువ చివరి భూముల 30వేల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించేందుకు, అదనంగా మరో 10వేల ఎకరాలకు ఆ నీటిని అందించేందుకూ రూపొందించిన పథకాన్ని ఆమోదించి, అందుకుగా కోటి రూపాయలు మంజూరు చేశారు.

ఇదే నీటిపారుదల విషయంలో ఆదెన్న, తదితర చిన్నల్లుడు చంద్రబాబు నాయుడికి చెందిన శాసనసభ్యులు చిన్నమల్లివరంవద్ద 70-80 వేల ఎకరాలకు నీటి పారుదల నొసగే గుండ్లకమ్మ రిజర్వాయరుకు సంబంధించిన విషయం ప్రస్తావనకు తెచ్చినప్పుడు ఆయన విరుచుకుపడ్డారు. "ప్రజలవద్దకు వెళ్ళండి. ఇద్దిరామలనుండి నిధులు సేకరించి మీరే ఖర్చుపెట్టండి; నాకు ఇవ్వాల్సిన అవసరం లేదు" అంటూ ముఖ్యమంత్రి రంకెలు వేశారు.

ఈ మొత్తం జిల్లా పర్యటన కార్యక్రమంలో ముఖ్యమంత్రి- జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, ప్రణాళికా బోర్డు సంఘం అధ్యక్షుడు శ్రీ యనమల రామకృష్ణుడును పూర్తిగా నిర్లక్ష్యం చేయడం అనేక అనుమానాల్ని రేకెత్తిస్తూంది. రెండురోజుల పర్యటనలో ముఖ్యమంత్రి ప్రసంగించిన చంద్రశేఖరపురం, మోపాడు, కనిగిరి, పెదారికట్ల సభల్లో జిల్లాలోని అందరు శాసనసభ్యుల, పార్లమెంటు సభ్యుల, జిల్లా మంత్రి, తన అంతరంగిక కార్యదర్శి తదితరులందర్నీ పేరుపేరునా చెప్పి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి యనమల రామకృష్ణుణ్ని కనీసం తాచీ తలచుకోకనైనా పోకపోవడం సందేహాలకు తావిస్తూంది.

### ఒంగోలులో ముఖ్యమంత్రి

ఈ పరిణామం తరువాత అనేకమంది అప్పుడే క్యాబినెట్ హోదా కల్గిన సహకార మంత్రి శ్రీ యనమల రామకృష్ణు

—కొరవ 7 వ పేజీలో

# "జిల్లాలో కాంగ్రెస్‌ను అప్రతిహతమైన సంస్థగా పటిష్ట పరచుకుందాం"


ఈ వారంలో -11 తేది- మాజీ రెవిన్యూ మంత్రి శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి మరో రెండు మండలాల కాంగ్రెస్ వర్కర్ల సమావేశాల్లో పాల్గొన్నారు. అందులో ఒకటి ఉదయం మనుబోలు మండలం సభ- అక్కడే ఒక తోటలోను, సాయంత్రం వెంకటాచలం మండలం సభ సర్వేపల్లి రిజర్వాయరు బంగళావద్ద ఏర్పాటయ్యాయి. ఒక్కొక్కటి నాలుగేసి గంటల చొప్పున జరిగాయట. రెండు సమావేశాలలో వెయ్యి మందికి తక్కువ లేకుండా కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారన్నారు.

## జనార్ధనరెడ్డి

మనుబోలు సభకు శ్రీ నువ్వుల వెంకటరత్నంనాయుడు అధ్యక్షించారు. వేమారెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లా కాంగ్రెస్ కోశాధికారి జె. కె. రెడ్డి, సి. వి. శేషారెడ్డి మాజీ ఎం. పి. గౌస్‌మొహిద్దీన్, ఓరేపల్లి వెంకటసుబ్బయ్య; స్థానికులైన కలిచేటి శ్రీనివాసులురెడ్డి, అగపాల చంద్రశేఖరరెడ్డి, సీతాపతి ప్రభృతులు పుట్టన్యసించారు.

"కాంగ్రెస్‌కు బలం లేకుండా పోలేదు; కాంగ్రెస్ వర్కర్లకు, అభిమానులకు కొరతలేదు. కాని తెలుగుదేశంవారి దెబ్బ

—కొరవ 7వ పేజీలో

22-10-86 బుధవారం ఉ. 10-30 గంటలకు

రెవిన్యూశాఖామాత్యులు

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారిచే

శుభప్రారంభం

ప్రత్యేకతలు

★ విశాలమైన ఏ.సి., నాన్ ఏ.సి. గదులు

★ వీనులవిందైన ఛానల్ మ్యూజిక్

★ అన్నిరూములకు టెలిఫోన్ సౌకర్యం

★ రుచులూరించే శాకాహార భోజన, ఫలహారశాల

★ ఆహ్లాదకరమైన వాతావరణం

ఆర్కిటెక్టు & ఇంజనీరు

శ్రీ బి. మల్లికార్జున్

# హోటల్ చిన్ని ఇంటర్నేషనల్ A/C

( శ్రీనివాసమహల్ సమీపం )

నగరం నట్టనడుమ వుండి నెల్లూరుకు శోభను కూర్చుతూ రైల్వేస్టేషను, బస్‌స్టాండులకు అతిసమీపంలోవుంటూ, భారతప్రభుత్వ టూరిజం డెవలెప్‌మెంటు బోర్డు ఆమోదంపొందిన అత్యంతాధునిక వసతులుకలిగిన హోటలు.

అందరికీ ఇదే మా హార్దిక ఆహ్వానం

-ప్రొప్రయిటర్స్ : చిన్ని బ్రదర్స్

## సినిమా

(9 వ పేజీ తరువాయి)

మరెం వెరె హోటల్లో ప్రయత్నించండి. ఆ యువకులిద్దరూ అనుసరించారు తెలుగులో మాట్లాడుతూ. ఆమె దృష్టిని ఆకర్షించారు. తమ సుగాము పరిచయం చేసుకుని, ఆ యువతి మద్రాసుకు ఎందుకొచ్చిందో తెలుసుకున్నారు. "ఓస్... మహాసినిని చూడాలా? ఒకెంత పనీ! మాతోవస్తే తీసుకెళ్తాం. ముందు మీకు ఓ హోటల్లో గదిని ఇప్పిస్తాం. అక్కడ మీరు స్నానం చేసి, దుస్తులు మార్చుకుంటే బయలుదేరదాం," అంటూ ఆ అమాయకురాలిని డాక్టర్ రాధాకృష్ణన్ రోడ్‌లోని ఒక లాడ్జికి తీసుకెళ్ళారు. అక్కడ ఒక డబుల్‌రూమును ఒక్కరు తీసుకున్నారు. గదిలోకి ఆమె ప్రవేశించగానే, తలుపుకు గొళ్ళెం పెట్టి, బలవంతంగా ఆ యువకులిద్దరూ చెరిచారు.

ఇంటిలో శ్రీ ఎస్. ఆర్. నరసింహారెడ్డి తన కుమార్తె కనిపించక పోలీస్ రిపోర్టు ఇచ్చారు.

ఒక రెడిమేడ్ బట్టలకొట్టువద్ద దీనవదనంతో వున్న సుశీలమ్మను మద్రాసు పోలీసులిద్దరు చూశారు. ఆమె పరిస్థితి వారికి సంశయం కలిగించింది. ఆమెను విచారించగా తనకు జరిగిన ఘోరాన్ని వివరించింది. ఆ యువకులిద్దరి ఆనవాళ్ళు చెప్పింది. పోలీసులు గాలించి ఆ యువకులను అరెస్ట్ చేశారు. వాళ్ళు ఒక కంపెనీలో గుమాస్తాలుగా పని చేస్తున్నారట.

ఇలా ఇంట్లో చెప్పాచేయకుండా ఒంటరిగా వచ్చి మద్రాసులో తిరిగే యువతులను ఒకకంట కనిపెట్టడానికి తమిళనాడు పోలీసుశాఖ ప్రత్యేకంగా కొందరు మహిళా పోలీసులను నియమించింది. వీళ్ళు సెంట్రల్ స్టేషన్‌లోనూ, బస్‌స్టాండ్‌లలోనూ నిఘావేసి ఉంచుతారు.

### కె. విశ్వనాథ్ దర్శకత్వంలో సుదర్శన సినీ ఎంటర్ ప్రైజెస్ చిత్రం

సవేరా హోటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎ. వి. కె రెడ్డి సమర్పణలో సుధాకర్, కమలాకర్ నిర్మించే సుదర్శన సినీ ఎంటర్‌ప్రైజెస్‌వారి చిత్రంలో నేపథ్య గాయని ఎస్. జానకి కుమారుడు మురళీకృష్ణ పరిచయం గావింపబడుతున్నారు. సత్యనారాయణ, వి. కె. కె., ఆక్టర్ [illegible] శేఖర్, సాక్షి రంగారావు, మిశ్రో, పంగాయం, సుమలత, ముచ్చెర్ల అరుణ, జయలలిత, అంతరికేరితోపాటు సంగీత నృత్యాలు తెలిసిన పద్మాగం శ్రీవిద్యాసాగర్ అనే పదేళ్ళ బాలుడుకూడా పరిచయం గావింపబడుతున్నాడు. సంగీతం: కె. వి. మహదేవన్. నవరసభరితంగా కళాత్మకంగా నిర్మింపబడుతున్న ఈ మహోన్నతమైన చిత్రానికి కళాతపస్వి కె. విశ్వనాథ్ దర్శకుడు.

### నెల్లూరీయుడు కోటారెడ్డి దర్శకత్వంలో "అల్లుడుకోసం"

వినోదాత్మక చిత్రాలను డైరెక్ట్ చేయడంలో సిద్ధహస్తు డనిపించుకున్నారు ఎం. ఎస్. కోటారెడ్డి. ఈయన డైరెక్షన్లో బత్తుల రమణయ్య నిర్మించే "అల్లుడుకోసం" చిత్రంలో చంద్రమోహన్, కల్పన, సత్యనారాయణ, సాక్షి ప్రసాద్, రాళ్ళపల్లి వేలు, రావుగోపాలరావు నటిస్తారు. సంగీతం: పి. వి. రెడ్డి.

### చిత్రసమీక్ష

(9 వ పేజీ తరువాయి)

వాడు, రామ్మూర్తి అరాచకాల్ని చూపించడంలో దర్శకుడు పొరపాటు పడ్డారు. అవలంబించినతీరుతో ప్రతినాయకుడిలోని క్రూరత్వం తగ్గిపోయింది. మనుషుల్ని కాల్చే పరమహంతకుడికి చిల్లర చిల్లర పనులు దేనికి?

బానిసల్ని వంకపెట్టి రామ్మూర్తి ఉపయోగించిన విధానంకూడా అసంబద్ధంగావుంది. వారిచేత కేవలం చిన్న చిన్న పనులు చేయించడానికి అంతపెద్ద గూండాయిజం. అపాటి భయంకర విషవలయం వారిచుట్టూ ఉన్నదంలో అర్థం లేదనిపిస్తుంది.

బానిసల జీవన విధానం అంతా అస్పష్టత! వారి కష్టాలు, కన్నీళ్ళు చూపించి సానుభూతి రాంబట్టలేకపోతే, వారి ప్రాముఖ్యతనే మర్చిపోయారు మన దర్శకుడు. పరకాయుడి ప్రహసనంలో కూడా దర్శకుని తప్పటడుగు కన్పిస్తుంది.

ఈ చిత్ర సంభాషణల్లో వేగమైన ఒరవడి లోపించింది. పరుచూరి సోదరుల మాటల్లో బలంలేక, ఒకే తరహాగా ఉండి ఈ సినిమాకు సరిపోలేదు. "స్త్రీ సంస్కారంతో పురుషుల్ని అదుపులో పెట్టాలే తప్ప అందంతో కాదు" అనడంలాంటి కొన్ని కొన్ని తప్ప.

నటనాపరంగా చెప్పాలంటే చిరంజీవికి ఈ తరహా పాత్రలు కొట్టిన పిండి. ఆయన ముఖంలో భావాలు ప్రేక్షకుల్ని కలవరపెడ్తాయి. ఆవేశపూరితుల్ని చేస్తాయి. 'సింహం'గా చిరంజీవి సోదరుని అభినయంకూడా బాగుంది. విభిన్న భూమికలో అల్లరిపిల్లగా రాధ జీవించింది. సుహాసిని నటన మామూలుగా బాగానే వుంది. రావుగోపాలరావు తనపాత్రలో రాణించలేకపోయాడు.

ముష్టియుద్ధాల్లో, పాటల చిత్రీకరణలో కోదండరామిరెడ్డి తన ప్రత్యేక శైలిని మరోసారి రుచి చూపించారు. ★

### గోపాలరెడ్డి ప్రశ్న

(9 వ పేజీ తరువాయి)

సరే తిరగటం. ఒక్కడ అమోదముద్ర పడకపోతే రివైజింగ్ కమిటీ! ఇంకో ప్రదర్శన ఏర్పాటుచేయడం.... ఒకటా, రెండా? అందుకే ఎస్. గోపాలరెడ్డి అన్నట్లు చిత్రనిర్మాణంలో అనుభవం పొందినవారినే సెన్సార్ సభ్యులుగా నియమించడం అన్నివిధాలా మంచిది. వాళ్ళకే నిర్మాతల సాధకబాధకాలు అర్థమవుతాయి.


### జమీన్‌రైతు చందా

| | |
|---|---|
| సంవత్సర చందా | 50.00 |
| ఆరునెలలకు | 26.00 |

విడి ప్రతి ఒక్కరూపాయి.



### గంధ మహోత్సవం
మరియు
### వేలం ప్రకటన

అనుమసముద్రంపేట(రహంతాబాద్) ఆత్మకూరు తా., నెల్లూరుజిల్లా శ్రీ శ్రీ హజరత్ సయ్యదు కాజా నయ్యద్ రహమతుల్లా నాయెబే రసూల్‌వారి గంధము 29-11-88 శనివారం రాత్రి, జెండా నమ్మ గంధం, 11-11-88 మంగళవారం రాత్రి. అందరూ పాల్గొనప్రార్థన,

వేలము ప్రకటన

24-10-88 శుక్రవారం పై హజరతయ్యగారి ట్రస్టీ ఆఫీస్‌వద్ద ఉ. 8 గంటలకు పై దర్గాయొక్క వాడిన ఫ్యాన్లు (కరెంటు) పలుసైజులలో 10 ఫ్యాన్లు వేలం వేయబడును. వేలం పాటలో పాల్గొని పాటపాడి అధిక పాట పాడిన వారు సైకం చెల్లించి ఫ్యాన్లు పొందవచ్చును.

-ఎస్. జి. అబ్దుల్ కాదర్
Hon. Managing Trustee,
A. S. PET దర్గా





హిందూస్థాన్ లీవర్ వారి

# మీ ఆదరణకు మా అభినందనలు

భార్గవ్ ఆర్ట్ ప్రొడక్షన్స్





"మన్నెంలో మొనగాడు" చిత్రం అన్నితరగతుల ప్రేక్షకుల్ని ఇంతగొప్పగా ఆకట్టుకోవడం కొత్తదనాన్ని కోరుకొనే సంస్థగా మాకెంతో సంతోషంగా వుంది.

ఈ చిత్రంలో కథానాయికి వెన్నెల కథ ప్రకారం వయసు కురాని (సమర్తకాని) అమ్మాయి. అలాంటి చిన్న అమ్మాయి కుమారి వెన్నెల ఈ పాత్రకు ఎన్నిక చేయడం జరిగింది. ఆమె "కేరళా స్టేట్ ఉమన్స్ రిక్రియేషన్ క్లబ్" నిర్వహించిన అందాల పోటీలో "కేరళాక్వీన్"గా సెలక్ట్ అయిన చాలా అందమయిన అమ్మాయి. కాని ఆమె ధరించిన వెన్నెల పాత్ర కోసం. ముక్కుకు బులాకీలు, పక్కకొప్పు, నాటు చీరకట్టుతో కొండజాతి పిల్లగా చూపించాల్సిరావడంతో, అందమయిన అమ్మాయిని నాటుగా చూపించాల్సివచ్చింది. పాత్రకోసం తన అందాన్ని దాచుకొన్న కుమారి 'వెన్నెల' భవిష్యత్తులో తప్పకుండా అందాల కథానాయికిగా నిలబడుతుందని మానమ్మకం. ఈ మాట చదివాక మళ్ళీ మీరు చిత్రం చూస్తే వెన్నెల పాత్ర చాటున కుమారి వెన్నెల మీకు తప్పకుండా అందంగా కనబడుతుంది.

చివరన "క్లయిమాక్స్"లో సూరీడు పాత్రను ఎందుకు ఉరి తీశారు! అతను చేసిన తప్పేమిటి? అంత దుర్మార్గం చేసిన మనిషి మృగాన్ని తరిమి తరిమి వేటాడి చంపడం నేరం ఎలా అవుతుంది! సూరీడు తప్పకుండా బ్రతికి వుండాలి అని అన్నితరగతుల ప్రేక్షకుల్నించి ఉద్రేకంగా వినబడుతున్న మాట.

కాని ఈ 'మన్నెంలో మొనగాడు' చిత్రకథ కల్పించింది కాదు. బ్రిటిష్ పాలన కాలంలో మన్నెంలో జరిగిన నిజం. ఆ వెన్నెల అలాగే మట్టిలో కలిసి పోయింది. ఆ సూరీడు అలాగే రాలి పోయాడు. వాళ్ళ విషాదాంతం ప్రేక్షకుల్లో ఇంత ఉద్రేకాన్ని, సంచలనాన్ని, రేకెత్తించిందంటే ఆ వెన్నెల సూరీడు జీవితాలు కళ్ళకు కట్టినట్టు చూపించాలన్న మా ప్రయత్నం ఫలించిందని భావిస్తున్నాం.

ఆ రెండు జీవితాలు సూరీడు, వెన్నెలా ఈ లోకంలో వున్నంత కాలం మీ మనసుల్నించి కోరుకొనేది మీ రెండు కన్నీటి చుక్కలు.

# మన్నెంలో మొనగాడు

భార్గవ్ ఆర్ట్స్ ప్రొడక్షన్స్